# ప్రభుత్వ ఉద్యోగం ఉపాధి కాదు ప్రతి కుటుంబానికి భరోసా

**ముగిసిన ఐక్యత ఫౌండేషన్ ఉచిత శిక్షణ శిబిరం**
**ముగింపు సందర్భంగా పలు సూచనలు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కడ్తల్ మండలం, కర్కల్ పహాడ్‌లో గ్రామంలో ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఎస్సై కానిస్టేబుల్ శిక్షణ శిబిరం విజయవంతంగా మోగియడం జరిగింది. గ్రామీణ నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అండగా నిలుస్తూ 65 రోజులుగా నిర్విరామంగా కొనసాగిన ఉచిత పోలీస్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఁ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులను అభినందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి భవిష్యత్ పోటీ పరీక్షల్లో విజయాన్ని సాధించేందుకు అవసరమైన విలువైన సూచనలు, సలహాలు అందించారు, సూచనలు చేసిన అయితే ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదని,కుటుంబానికి భరోసా కల్పించడంతో పాటు సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని పేర్కొన్నారు. శిక్షణ శిబిరంలో పాల్గొన్న ప్రతి అభ్యర్థి ఇదే క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు,

పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదవడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం, సమయపాలన పాటించడం ఎంతో ముఖ్యమని అన్నారు. అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా,ప్రతి ప్రయత్నాన్ని ఒక కొత్త అవకాశంగా భావించి ముందుకు సాగాలని అభ్యర్థులకు పిలుపునిచ్చారు, గత 65 రోజులుగా శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా సద్వినియోగం చేసుకున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ,ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలు వారి ఉద్యోగ సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు,

భవిష్యత్తులో కూడా నిరుద్యోగ యువత కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ ఫ్యాక్టరీ ద్వారా ఎ 1 ఐ టి మరియు భాషా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు, అలాగే ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కల్వకుర్తి నియోజకవర్గ యువతకు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు,ప్రతి కుటుంబంలో కనీసం ఒక ఉద్యోగి ఉంటే ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి బలోపేతం అవుతుందని పేర్కొంటూ, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగి అనే లక్ష్యంతో తమ సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. యువత అందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు,దశిక్షణ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించి తమలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు,ఈ శిక్షణ తమ ప్రభుత్వ ఉద్యోగ కలలను సాకారం చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందించిన సేవకి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,అధ్యాపకులు, విద్యార్థులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మల్లేశ్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న పుడ్ కమిషన్ సభ్యులు గోలి శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండలశీలో వివిధ శుభకార్యాలలో పాల్గొన్న పుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన పాత్లావత్ బుజ్జి ఁ నర్సింహా కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి, వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జోగయ్య తమ్ముడి కుమారుల పుట్టు పంచేలా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులను,కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు

ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబం ఆనందం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ,కల్వకుర్తి మాజీ మున్సిపాల్టీ ఛైర్మన్ సత్యం , వెల్దండ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్టారామిరెడ్డి , వైస్ ఎంపిపి,వెంకటయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ నరసింహ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మ కొండ రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**

గాదిరాల్ గ్రామానికి చెందిన రుక్కమొల్ల కృష్ణయ్య భార్య గత కొన్ని నెలల నుండి అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారంనాడు మృతి చెందింది విషయం తెలుసుకున్న గాదిర్యాల గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ ఆధ్వర్యంలో పోగుచేసిన 5000 రూపాయలు ఆదివారం నాడు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి అధైర్య పడకూడదని కుటుంబానికి ధైర్యం చెప్పారు. అలాగే గ్రామ మహిళా సంఘ సభ్యులు ఆధ్వర్యంలో 6050 రూపాయలు, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు ఆధ్వర్యంలో 21000 ఆర్థిక సహాయం అందజేశారు

## హమాలీలకు కూలీ రేట్లు పెంచాలి



**ఆందోళనకు సీపీఐ మద్దతు..**
**హోల్‌సేల్ వ్యాపారుల మొండి వైఖరి వీడాలని డిమాండ్**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):**

గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీలకు తక్షణమే కూలీ రేట్లు పెంచాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. హమాలీల ఆందోళనకు మద్దతుగా ఆదివారం మార్కెట్‌లో అరగంటపాటు పనులను నిలిపివేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి నాయకుడు గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా హమాలీలు కూలీ రేట్ల పెంపు కోసం పలుమార్లు ఆందోళనలు చేస్తున్నప్పటికీ హోల్‌సేల్ వ్యాపారులు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీల జీవనం భారంగా మారిందని, వారి శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా వెంటనే కూలీ రేట్లను సవరించాలని కోరారు. హోల్‌సేల్ వ్యాపారులు తమ మొండి వైఖరిని వీడి హమాలీల న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోసిక మోహన్, నగర సహాయ కార్యదర్శి తాళ్లపెల్లి మల్లయ్య, కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ గోదావరిఖని మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఎం.ఎ. గౌస్, నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీ మియా, గాలిపెల్లి సతీష్ కుమార్తో పాటు హమాలీలు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ అనిత మల్లేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామం లో గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి భూమి పూజ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. రానున్న బోనాల పండగ వరకు గుడిని పూర్తి చేయాలనే సంకల్పం తో ముందుకెళ్లడం జరుగుతుంది గుడి నిర్మాణానికి గ్రామస్తులు గాని భక్తులు గాని వస్తురుపేనా లేదా ధన రూపేణా సహకరించగలరు అందరం కలిసి బోనాల పండగ వరకు గుడిని పూర్తి చేసేవిధంగా ప్రయత్నం చేద్దామని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం లో, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ రాజమోని తిరుపతి అంబటి నర్సింహా కుమ్మరి రవి అంబటి వెంకటేష్ వార్డుసభ్యులు కడమోని రాము, రాజమోని జ్యోతి లక్ష్మయ్య మద్దూరి మాధవి మహేష్ రాజమోని జంగయ్య రాములు ఏడ్ల రాజు, పులిజాల వెంకటయ్య వాలీబాల్ యూత్ ప్రెసిడెంట్ పులిజాల మహేష్ గౌడ్ మరియు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలి



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

గ్రామీణ ప్రాంతాల్లోని బీద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఆదివారం కమాన్ పూర్ గ్రామపంచాయతీ వద్ద కరీంనగర్ కు చెందిన అఖిర ఆస్పత్రి వారు ఉచిత మెగావైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రి శిబిరాన్ని స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి, కోశాధికారి డాక్టర్ పి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పేద ప్రజలు ఉన్నారని వారికి గాను ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు. సుమారు 50వేల రూపాయలతో రోగులకు మందులను పంపిణీ చేయడం జరిగింది. తమకు పూర్తిగా సహాయ సహకారాలు అందించిన లైన్స్ క్లబ్ వారికి ఆసుపత్రి వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లయన్ ఇనగంటి భాస్కరరావు మచ్చ గిరి రాము ముకుంద రాజన్న సొప్పరి సంతోష్ కుమార్ జబ్బర్ ఖాన్ ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్ వార్డ్ సభ్యులు సందీప్ కుమార్ అకిరా హాస్పటల నిర్వాహకులు బద్దం దీపక్ రెడ్డి అంకం భరత్ తో పాటు డాక్టర్లు డాక్టర్ తుంపిడి రాజశేఖర్ న్యూరో సర్జన్ డాక్టర్ స్వాతి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నవీన్ రెడ్డి ఆర్థోసర్జన్ హాస్పటల్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రిపోర్టర్ నర్సింలు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ మండలం బంగ్లా వెంకటపూర్ గ్రామానికి చెందిన రిపోర్టర్ నర్సింలు ద్వితీయ కుమార్తె రాజరాజేశ్వరిని ఇటీవల క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, బిఆర్ఎస్ నాయకులు ఎన్.సి. సంతోష్‌తో కలిసి నర్సింలు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాగిని మరణం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. క్షణిక ఆవేశంలో తీసుకునే ఇలాంటి నిర్ణయాలు తల్లిదండ్రులకు కోలుకోలేని శోకాన్ని మిగులుస్తాయని అన్నారు. నేటి యువతీ యువకులు నిరాశ నిస్పృహలకు లోనుకాకుండా, చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పుట్టెడు దుఃఖంలో ఉన్న రిపోర్టర్ నర్సింలు కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ఒడిశాలో.. జూలపల్లి ఒగ్గు డోలు కళాకారుల ప్రదర్శన..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

ఒడిశా రాష్ట్రంలోని సంబల్ పూర్ లో నిర్వహించిన "శీతల్ షష్ఠి" మహోత్సవాలలో కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ "ఒగ్గు డోలు" కళాకారుల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. డోలు వాయిద్యంతో పాటు వివిధ రకాల విన్యాసాలు, నృత్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఉత్సవ ప్రదర్శనలో ఒగ్గు డోలు కళాకారులు ఎలబోయిన కుమార్ యాదవ్, ఎలబోయిన మహేష్ చంద్ర యాదవ్, ఎలాబోయిన ప్రనుష్ యాదవ్, ఎలాబోయిన మనోహర్ యాదవ్ లతో పాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాప్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**



జగదేవపూర్ గ్రామానికి చెందిన చేర్యాల లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి ఆదివారం స్థానిక సర్పంచ్ పనగట్ల శ్రీనివాస్ గౌడ్ గ్రామ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగరాజు తో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మనోదైర్యంతొ ఉండలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంజుల బాల్ నర్సయ్య, బత్తిని శ్రీనివాస్ గౌడ్,బచ్చలి భాస్కర్,మచ్చ బాబు,గడ్డం కనకయ్య,మాజీ ఎంపిటిసి ల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్,నాయకులు దాచారం కనకయ్య, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మండల యూత్ విభాగం అధ్యక్షులు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

